



# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)






Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 294 | శుక్రవారం 21 నవంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## స్థానిక ఎన్నికల్లో పోటీకి ఎవరూ ముందుకు రావడంలేదు: ఎంపీ ఈటల రాజేందర్



## మావోయిస్టుల వరుస ఎన్‌కౌంటర్లు.. ఏపీ హైకోర్టులో సంచలన పిటిషన్



## కస్టోడియల్ డెత్‌పై విచారణ జరపాలి.... కవిత



## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి.. కేసు నమోదు చేసిన పోలీసులు




## బీహార్ సీఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారం.. హాజరైన ప్రధాని మోడీ



## తెలంగాణలో మోగనున్న పంచాయతీ ఎన్నికల నగారా




## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం..

# ఎమ్మెల్యే దానంకు స్పీకర్ మరో నోటీసు!



**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (ఆంటీ-డిఫెక్షన్ చట్టం) ప్రకారం పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ నేతలు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మూడు నెలల్లో (అక్టోబర్ 31, 2025 నాటికి) విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆ అనర్హత పిటిషన్లపై విచారణను ఇప్పటికే ప్రారంభించారు.

అయితే, విచారణను మరింత ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష బీఆర్ఎస్ నవంబర్ 17న సుప్రీంకోర్టులో స్పీకర్‌పై కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు,

## దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేయండి.. కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి సూచన



**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ప్రజలు తినే బియ్యాన్ని ఇస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని సీఎం చెప్పారు. గురువారం ఉదయం హోటల్ తాజ్ కృష్ణలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రేక్ ఫాస్ట్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో పంపిణీ చేస్తున్నట్టుగా కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే దీనిపై అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి సూచనపై స్పందిచిన ప్రహ్లాద్ జోషి.. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సివిల్ సప్లయ్ ప్రిన్సిపల్ సెక్రటరీ స్టీఫెన్ రవీంద్ర, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పత్తి రైతు చిత్తు...!

## కొనుగోళ్లలో దళారులదే హవా




మిగతాది 2 లో

- తేమ శాతం నిబంధనలు - రైతులకు పెద్ద గుదిబండ
- సీసీఐకి వెళ్లడానికి రైతులు వెనుకంజ
- సీసీఐ ధర రూ.8110 - బ్రోకర్ల వద్ద మాత్రం రూ.6100
- తేమ, రంగు పేరుతో క్వింటాళ్లకు భారీ తరుగు
- 45 లక్షల ఎకరాల్లో పత్తి సాగు - కానీ అమ్మకాలు దళారుల చేతిలోనే
- జిన్నింగ్ మిల్లుల సమ్మె... రైతులపై మరో భారంగా
- మద్దతు ధరపై అబద్ధాలు వ్యాప్తి - రైతులకి మోసపూరిత సమాచారం

రాష్ట్రంలో ఈ సీజన్ పత్తి పంట పెద్ద మొత్తంలో రావడంతో రైతులను మోసగించి దళారులు కొనుగోలు పెద్ద ఎత్తున చేపట్టారు. కపాస్ కిసాన్ యాప్ తీసుకురావడంతో పాటు తేమ శాతం నిబంధనలు పెట్టడంతో అన్నదాతలు కేంద్రాలకు వెళ్లేందుకు మొగ్గు చూపడం లేదు. ఏలాంటి శ్రమ లేకుండా క్వింటాళ్లకు రూ. 2వేలు తక్కువైన సరే బ్రోకర్లనే రైతులు ఆశ్రయిస్తున్నారు. ఒక వేళ రైతులు సీసీఐకి అమ్మాలని ప్రయత్నం చేసిన అక్కడ తూకం వేయడం లేదని, జిన్నింగ్ మిల్లులు సమ్మె చేస్తున్నాయని చెబుతూ తమ వైపు వచ్చేలా కుట్రలు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. చేనులోని నుంచి ముందుగా వచ్చిన పత్తి పంట నాణ్యత, బరువు వస్తుందని దళారులు కొనుగోలు చేస్తున్నారు.

## బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతి, గవర్నర్‌కు గడువు విధించలేం: సుప్రీంకోర్టు




**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిల్లుల ఆమోదానికి గవర్నర్, రాష్ట్రపతి గవర్నర్ లకు గడువు విధించలేమని తెలిపింది. బిల్లుల ఆమోదానికి గవర్నర్ కు కాలపరిమితి లేదని అదే సమయంలో గవర్నర్లు అపరిమిత అధికారను వినియోగించలేరని స్పష్టం చేసింది.

## డిసెంబర్ 1 నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన



**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకోబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో డిసెంబర్ నెలలో భారీ స్థాయిలో ప్రజా పాలన ఉత్సవాలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 1 నుంచి జిల్లాల పర్యటన ప్రారంభించనున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నుంచి మొదలుకానున్న ఈ పర్యటన డిసెంబర్ 7 వరకు కొనసాగనుంది.

## పంచాయతీరాజ్ శాఖలో భారీగా ప్రమోషన్లు



**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్.. సామాన్య ప్రజలతో పాటు అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. అలానే ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై నిర్ణయం తీసుకుంటూ.. నిధులను విడుదల చేస్తూ.. వారికి కూడా ఊరట కల్పిస్తోంది. అలానే పలు శాఖల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల అంశం మీద కూడా నిర్ణయం తీసుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోనా ఆ శాఖ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ఏడేళ్ల క్రితం ప్రమోషన్ పొందిన వారికి తాజాగా పదోన్నతి కల్పించింది. అలానే అదే శాఖలో ఒకేసారి 130 మందికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం.. పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు సంవత్సరాల క్రితం అనగా 2018 కంటే ముందు పదోన్నతి పొందిన వారిని.. ఇప్పుడు 10 శాతం కోటా కింద సూపరింటెండెంట్లుగా ప్రమోట్ చేస్తూ.. పీఆర్, ఆర్డీ డైరెక్టర్ తాజాగా గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో 2 మల్టీ జోన్లు ఉండగా.. వీటిల్లోని 7 జోన్లలో అర్హులైన 9 మందికి సూపరింటెండెంట్లుగా ప్రమోషన్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అలానే రాష్ట్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. ఈ శాఖలోని సీనియర్ అసిస్టెంట్లకు.. సూపరింటెండెంట్లుగా ప్రమోషన్ కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా ఒకేసారి 130 మందికిపైగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ లీడర్లు, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలానే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఫార్ములా ఈ-కార్ రేసు కేసు.. కేటీఆర్ పై విచారణకు అనుమతినిచ్చిన గవర్నర్



**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫార్ములా ఈ-కార్ రేసు నిర్వహణలో రూ. 55 కోట్లకు పైగా అక్రమాలు జరిగాయన్న కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసుకునేందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. ఈ మేరకు సెప్టెంబర్ 9న రాజ్‌భవన్‌కు ఏసీబీ ఫైలు పంపగా, రాష్ట్రపతి కార్యాలయం నుంచి న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం గవర్నర్ బుధవారం గురువారం ఉదయం కేటీఆర్‌పై విచారణకు అనుమతినిస్తున్నట్లుగా ఫైలుపై సంతకం చేశారు.

## ఇందిరమ్మ చీరలు కావాలంటే ఇవి తప్పనిసరి మార్గదర్శకాలు జారీ

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమం అమలుకు బుధవారం కీలక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. పంపిణీ పారదర్శకంగా, సమర్థవంతంగా జరగడానికి పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. మండల స్థాయిలో లాంఛనంగా ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించిన వెంటనే.. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేపట్టాలని సెర్ప్ స్పష్టం చేసింది. ప్రతి మండలంలో సబ్ కలెక్టర్ లేదా ఆర్డీవోను పర్యవేక్షణ అధికారిగా నియమించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సూచనల మేరకు.. మహిళా సంఘాల సభ్యులు ఇంటింటికీ తిరిగి, మహిళలకు బొట్టు పెట్టి మరీ గౌరవంగా చీరలను పంపిణీ చేయనున్నారు.

కాగా, 18 ఏళ్లు దాటిటి మహిళలు అందరికీ ఈ పథకం కింద చీరలు అందిస్తారు. చీరల పంపిణీలో అక్రమాలకు తావు లేకుండా, సాంకేతికతను వినియోగించాలని సెర్ప్ నిర్ణయించింది. చీరలు తీసుకునే మహిళలు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు చూపించాలి. పెన్షనర్ల ముఖగుర్తింపు కోసం వినియోగిస్తున్న మొబైల్ అప్లికేషన్‌ను ఈ పంపిణీలో కూడా వినియోగించనున్నారు. చీరను అందుకున్నట్టుగా మహిళ ఫొటోను యాప్‌లో తప్పనిసరిగా తీసుకోవాలి. సభ్యులకు వారి ఆధార్ నంబర్‌తో యాప్‌లో ఫొటో తీసుకున్న తర్వాతే చీరలను అందజేస్తారు. మహిళా సంఘాలలో సభ్యులు కానివారు ఎవరైనా చీర తీసుకోవాలనుకుంటే.. వారికి తక్షణమే సభ్యత్వాన్ని నమోదు చేసిన తర్వాతే పంపిణీ చేయాలి. పంపిణీ పురోగతిపై రోజువారీగా నివేదికలను జిల్లా కలెక్టర్లు సెర్ప్ ప్రధాన కార్యాలయానికి పంపించవలసి ఉంటుంది.

18 ఏళ్లు దాటిన మహిళలకు చీరలు పంపిణీ చేస్తుండగా, యువతులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకునే యోచనలో ప్రభుత్వం ఉంది. 15 నుంచి 18 ఏళ్ల లోపు యువతులకు సల్వార్ కమీజ్‌లు లేదా లంగావోణీలు వంటివి పంపిణీ చేయాలని సెర్ప్ యోచిస్తోంది. దీనిపై ప్రభుత్వ అనుమతి లభించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటారు. ఇక రాష్ట్రంలో కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక పరిపాలనా నిర్ణయం తీసుకుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పురపాలక ప్రాంతాల పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)ను విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు విభాగాలలోని స్వయం సహాయక సంఘాలను ఏకం చేసేందుకు వీలుగా, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌ను అదనంగా మెప్మా మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలంగాణలో మోగనున్న పంచాయతీ ఎన్నికల నగారా




**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. పోటీకి సిద్ధమవుతున్న నేతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించింది. దీంతో మరో వారంలో రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తం మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిన విషయం తెలిసిందే. డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీలోపు ఎన్నికలు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు గత నెలలో నోటిఫికేషన్ ఇచ్చారు. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ ఇచ్చారు. నామినేషన్లు తీసుకునే సమయంలోనే బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆ ఎన్నికలను నిలిపివేసింది. ఈసారి అలాంటి పరిస్థితులు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. మరోవైపు గ్రామాల్లో పాలకవర్గాలు లేక దాదాపు 18 నెలలు గడుస్తున్న విషయం తెలిసిందే. ఇద్దరు పిల్లల నిబంధన కూడా ఎత్తివేయడంతో ఆశావహుల సంఖ్య పెరుగుతున్నట్లు సమాచారం.

## పత్తి రైతు చిత్తు..! కొనుగోళ్లలో దళారులదే హవా



నెల రోజుల పాటు భద్ర పరిచి అమ్మిన రైతుల పట్టాదారు పాసుబుక్ లతో సమీపంలోని సీసీఐ కేంద్రాల వద్ద మద్దతు ధరకే అమ్మేందుకు ఎత్తులు వేస్తున్నారు. అప్పటిలోగా పత్తి ధర మరో రూ. 1500 పెరగవచ్చని అంచనా వేస్తూ తేమ శాతం, రంగు మారిందనే సాకుతో తక్కువ ధరకు కొంటూ లాభాల మూటగట్టుకునే పనిలో దళారులు పడ్డారు. వీరికి స్థానిక అదికార పార్టీ నేతలు సహకరిస్తూ వచ్చిన లాభంలో తమకు చందాల రూపంలో ఇవ్వాలని ఒప్పందాలు చేసుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుతం పత్తి ధర రూ.8110 ఉండగా, మధ్య వ్యాపారులు రూ.6100 కే రైతుల ఇంటి వద్దకు వచ్చి తూకం వేస్తున్నారు. పచ్చిగా ఉందదని క్వింటాళ్లు పత్తిలో రెండు కిలోల తరుగు చేస్తూ దర్జాగా దోపిడీ చేస్తున్నట్లు రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. వ్యవసాయశాఖ అధికారులు ముందుగా దళారులను కట్టడి చేసి, అన్ని పత్తి కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి తీసుకరావాలని కోరుతున్నారు. రాష్ట్రంలో గత నెల 21 నుంచి పత్తి కొనుగోలు ప్రారంభించగా ఇప్పటివరకు 244 జిన్నింగ్ మిల్లులు అందుబాటలో ఉండగా 1.21 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి 68,545 మంది రైతుల నుంచి సీసీఐ సేకరించి రూ.716.30 కోట్లు చెల్లింపులు చేసింది.

దళారుల అమ్మకాలే ఎక్కువ..

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సీసీఐ కేంద్రాల్లో పత్తి పంటను రైతులే అమ్మాలి. కానీ దళారులు పెద్ద మొత్తంలో అమ్మకాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ఏడాదిలో కూడా ఇదే విషయంపై ఫిర్యాదులు రావడంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కపాప్ కిసాస్ యాప్ తీసుకొని పట్టాదారు పాసు బుక్ కలిగిన రైతులు అమ్మేలా నిబంధనలు తీసుకొచ్చింది. ఈ షరతులు రైతులకు గుదిబండగా మారింది. కొత్త నిబంధనలతో రైతులు ఎవరు సీసీఐ కేంద్రాలకు వెళ్లకుండా దళారులకే అమ్మకాలు చేస్తున్నారు. ఈఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా 45.32 లక్షల ఎకరాలో పత్తి సాగు చేయగా, ప్రభుత్వం 28.29 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయవచ్చని భావించింది. కానీ అంచనా మేరకు రైతులు కేంద్రాలకు తీసుకరావడంపై అనుమానం వ్యక్తమౌతోంది. ప్రస్తుతం పత్తి తేమ 8 నుంచి 12 శాతం ఉంటే తూకం వేస్తున్నారు. ప్రభుత్వం 327 జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేయగా, ఇప్పటివరకు 244 మిల్లులు మాత్రమే కొనుగోలు చేపట్టాయి. ఇప్పటివరకు అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 11445 మెట్రిక్ టన్నులు, నల్లగొండ జిల్లాలో 10005 మెట్రిక్ టన్నులు, సంగారెడ్డి 9841, నారాయణపేట 9356, యాద్రాద్రి భువనగిరి 8968 మెట్రిక్ టన్నులు ప్రభుత్వం కొనుగోలు చేసింది.

ఊపందుకొని కొనుగోళ్లు..

కేంద్రం జిన్నింగ్ మిల్లులను విభజన చేయడంతో మిల్లర్లు రెండు రోజుల పాటు సమ్మెకు దిగారు. దీంతో సీసీఐ అదికారులు రాష్ట్రానికి వచ్చి వారితో చర్చలు జరిపి అన్నింటిని ఓపెన్?చేయించారు. గమనించిన దళారులు రైతులు అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఇకా కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాలేదని తప్పుడు ప్రచారం చేస్తూ మభ్యపెడుతున్నారు. కేంద్రాలకు రైతులు ఒకరు వెళ్లిన మద్దతు ధర రూ. 8110 వస్తుందని ఈ దెబ్బకు తమకు ఎవరు అమ్మకాలు చేయరని భావిస్తూ కేంద్రాలు మూసివేసినట్లు రైతులకు ఫోన్ ద్వారా చెబుతున్నట్లు తెలిసింది. గ్రామంలో ఒక బ్రోకర్లు పెట్టుకుని అతని ద్వారా సీసీఐ కొనుగోళ్లపై అబద్దాలు ప్రచారం చేయిస్తున్నారు. పత్తి అమ్మకాల సమయంలో మొంథా తుఫాన్ రావడంతో తేమ శాతం ఆశించిన మేరకు నమోదు కాలేదు. దళారులు చౌక ధరకు కొనుగోలు చేసేందుకు తేమ అస్త్రంగా మారిందని అన్నదాతలు ఆరోపిస్తున్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి ఎవరూ ముందుకు రావడంలేదు: ఎంపీ ఈటల రాజేందర్

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** బీసీల గురించి మాట్లాడే అర్హత కేవలం బీజేపీకి మాత్రమే ఉందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం లేదని చెప్పారు. గ్రామాలు వల్లకాడులుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు నిధులు వస్తేనే వీధి దీపాల ఏర్పాటు ఇతర కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. రెండేళ్ల నుండి నిధులు రాక అభివృద్ధి కుంటుపడిందన్నారు.

స్థానిక ఎన్నికల్లో పార్టీలతో సంబంధం ఉండదని అన్నారు. గ్రామంలో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేవాళ్లనే గెలిపిస్తారని చెప్పారు. తమకు తెలిసినవాళ్లు, పనిచేసేవాళ్లనే గెలిపించుకుంటామని అన్నారు. సర్పంచ్ లుగా, ఎంపీటీసులుగా నిలబడేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. ముందుగా గతంలో సర్పంచులుగా పనిచేసినవాళ్ల బిల్లులు క్లియర్ చేయాలని సూచించారు. బిల్లులు రాక కొందరు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు.

## మావోయిస్టుల వరుస ఎన్‌కౌంటర్లు.. ఏపీ హైకోర్టులో సంచలన పిటిషన్

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర భద్రతా బలగాలు దండకారణ్య ప్రాంతాలను జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మావోయిస్టు పార్టీ టాప్ లీడర్, మోస్ట్ వాంటెడ్ హిడ్మా, ఆయన భార్యతో సహా అంగరక్షకులు ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే, ఈ నెల 28 నుంచి 30 వరకు దేశంలో మావోయిస్టుల ఏరివేత, ఆపరేషన్ కగార్ , టెర్రరిస్ట్ దాడుల ఎజెండాతో ఆల్ ఇండియా డీజీపీల సమావేశం జరగబోతోంది. అప్పటి లోపే మావోయిస్టుల మాటే వినిపించకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం శరవేగంగా ముప్పేట దాడికి ప్లాన్ చేస్తోంది. ఇక మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటే టార్గెట్‌గా తెలంగాణ ఎస్ఐబీ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిల కోసం ఏవోబీలో కూంబింగ్ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. అయితే, అనూహ్యంగా మావోయిస్టులు తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిలను కోర్టులో ప్రవేశపెట్టాలని తెలంగాణకు చెందిన గంగాధర్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లో ఈ నెల 18న పోలీసులు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిలను నిర్బంధంలోకి తీసుకున్నారని పేర్కొన్నారు. అయితే, ఆ పిటిషన్ రేపు హైకోర్టు ధర్మాసనం ఎదుటకు విచారణకు రానుంది.

## బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతి, గవర్నర్‌కు గడువు విధించలేం: సుప్రీంకోర్టు

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిల్లుల ఆమోదానికి గవర్నర్, రాష్ట్రపతి గవర్నర్ లకు గడువు విధించలేమని తెలిపింది. బిల్లుల ఆమోదానికి గవర్నర్ కు కాలపరిమితి లేదని అదే సమయంలో గవర్నర్లు అపరిమిత అధికారను వినియోగించలేరని స్పష్టం చేసింది. రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంధించిన ప్రశ్నల (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్)పై సీజేఐ జస్టిస్ బి.యార్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురితో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా గవర్నర్?కు మాత్రం తాము సూచనలు చేయగలమని స్పష్టం చేసింది. బిల్లుల విషయంలో గవర్నర్ కు మూడు ఎంపికలు మాత్రమే ఉన్నాయని బిల్లును ఆమోదించడం, రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరిగి అసెంబ్లీకి పంపడం మాత్రమే చేయాలని ఇవి కాకుండా గవర్నర్ %ఎబ% నాలుగో అధికారం లేదని స్పష్టం చేసింది.

కేసు నేపథ్యం ఇది..

తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్.ఎన్ రవి ఆమోదిచకుండా సుదీర్ఘకాలం జాప్యం చేయడం పట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి మూడు నెల్లోగా నిర్ణయం తీసుకోవాలని లేదంటే అవి ఆమోదం పొందినట్లే పరిగణించాలని గత సెప్టెంబర్ లో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్) 14 ప్రశ్నలకు సుప్రీంకోర్టుకు సంధించింది. రాష్ట్రపతి అభ్యర్థన మేరకు విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం ఈ కీలక తీర్పు వెలువరించింది.

## బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతి, గవర్నర్‌కు గడువు విధించలేం: సుప్రీంకోర్టు

రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంధించిన ప్రశ్నల (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్)పై సీజేఐ జస్టిస్ బి.యార్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురితో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా గవర్నర్?కు మాత్రం తాము సూచనలు చేయగలమని స్పష్టం చేసింది. బిల్లుల విషయంలో గవర్నర్ కు మూడు ఎంపికలు మాత్రమే ఉన్నాయని బిల్లును ఆమోదించడం, రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరిగి అసెంబ్లీకి పంపడం మాత్రమే చేయాలని ఇవి కాకుండా గవర్నర్ %ఎబ% నాలుగో అధికారం లేదని స్పష్టం చేసింది.

కేసు నేపథ్యం ఇది..

తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్.ఎన్ రవి ఆమోదిచకుండా సుదీర్ఘకాలం జాప్యం చేయడం పట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి మూడు నెల్లోగా నిర్ణయం తీసుకోవాలని లేదంటే అవి ఆమోదం పొందినట్లే పరిగణించాలని గత సెప్టెంబర్ లో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్) 14 ప్రశ్నలకు సుప్రీంకోర్టుకు సంధించింది. రాష్ట్రపతి అభ్యర్థన మేరకు విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం ఈ కీలక తీర్పు వెలువరించింది.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం.. ఎమ్మెల్యే దానంకు స్పీకర్ మరో నోటీసు!



**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (ఆంటీ–డిఫెక్షన్ చట్టం) ప్రకారం పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ నేతలు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మూడు నెలల్లో (అక్టోబర్ 31, 2025 నాటికి) విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆ అనర్హత పిటిషన్లపై విచారణను ఇప్పటికే ప్రారంభించారు.

అయితే, విచారణను మరింత ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష బీఆర్ఎస్ నవంబర్ 17న సుప్రీంకోర్టులో స్పీకర్‌పై కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు, పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఇప్పటివరకు ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తయింది. పార్టీ మారడంపై ఓ దఫా స్పీకర్ నోటీసులు అందుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కడియం శ్రీహరికి తాజాగా స్పీకర్ మరో నోటీసులు జారీ చేశారు. గతంలో వారిద్దరికీ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు సమయం కావాలని కోరడంతో వారు మరోసారి స్పీకర్ నుంచి నోటీసులు అందుకున్నట్లుగా తెలుస్తోంది. కాగా, ఆ నోటీసులలో అనర్హత పిటిషన్లపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్ పేర్కొన్నారు.

## ఫార్ములా ఈ-కార్ రేసు కేసు.. కేటీఆర్ పై విచారణకు అనుమతినిచ్చిన గవర్నర్

ఈ తాజాగా పరిణామంతో కేటీఆర్‌తో పాటు మాజీ ఎచ్ఎమ్డీఏ చీఫ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్) బీఎల్వీ రెడ్డి, మాజీ ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్‌లపై ఏసీబీ త్వరలోనే చార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే ప్రాసిక్యూషన్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ కేసు మరింత వేగం పుంజుకోనుంది. ఇప్పటికే ఇదే కేసులో కేటీఆర్ నాలుగు సార్లు ఏసీబీ విచారణకు కూడా హాజరైన విషయం తెలిసిందే.

2023 ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ–ప్రిక్స్ రేసుకు ఏస్ ఆటోమొబైల్స్ తో ఎలాంటి ఒప్పందం లేకుండానే రూ.54.88 కోట్లు చెల్లించారని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసిన కేటీఆర్‌పై అభియోగాలు ఉన్నాయి. ఆర్థిక శాఖ, ఆర్‌బీఐ అనుమతి లేకుండా విదేశీ కంపెనీ 'ఫార్ములా ఈ ఆపరేషన్స్'కు నిధులు బదిలీ చేశారని.. ఎచ్ఎమ్డీఏ, గ్రీన్‌కో, ఫార్ములా ఈ సంస్థల మధ్య రహస్య ఒప్పందాలు చేసుకున్నట్లుగా ఏసీబీ ఆరోపిస్తోంది. ఈ పరిణామంతో బీఆర్ఎస్ నేతృత్వంలోని ఫార్ములా ఈ–కార్ రేసు వ్యవహారం మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలకు రంగం సిద్ధమైంది.

## కస్టోడియల్ డెత్‌పై విచారణ జరపాలి.. తెలంగాణ జాగృతి చీఫ్ కవిత డిమాండ్

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ సబ్ జైలులో కర్ల రాజేశ్ అనే దళిత యువకుడి కస్టడీ మరణం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటూ బంధువులు, స్థానికులు, దళిత సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలోనే రాజేశ్ మరణంపై తాజాగా సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ వేదికగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత స్పందించారు. సూర్యాపేట జిల్లాలో కస్టడీలో ఉన్న ఓ దళిత బిడ్డను పోలీసులు కొట్టి చంపడం దారుణమని, బాధిత కుటుంబాన్ని బెదిరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ కస్టోడియల్ డెత్‌పై వెంటనే ప్రభుత్వం విచారణ చేపట్టాలని, డీజీపీ శివధర్‌రెడ్డి లేదా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి.. కేసు నమోదు చేసిన పోలీసులు

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులో సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. తన కారుకు సైడ్ ఇవ్వలేదనే కారణంతో బస్సును వెంబడించి బస్సు డ్రైవర్ బాలరాజ్‌పై దాడి చేశాడు. ఈ విషయంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. విధుల్లో ఉన్న డ్రైవర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన ఖండించారు. జిల్లా ఎస్పీ గీతే మహేష్ బాబాసాహెబ్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి, దాడి ఘటనపై తక్షణం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసి కారులో పరారైన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తన విధులను ఆటంకపరచడమే కాకుండా దాడి చేశాడని బస్సు డ్రైవర్ ఫిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదైందని, ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని ఎస్సై అశోక్ తెలిపారు.

## డిసెంబర్ 1 నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకోబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో డిసెంబర్ నెలలో భారీ స్థాయిలో ప్రజా పాలన ఉత్సవాలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 1 నుంచి జిల్లాల పర్యటన ప్రారంభించనున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నుంచి మొదలుకానున్న ఈ పర్యటన డిసెంబర్ 7 వరకు కొనసాగనుంది.పర్యటనలో భాగంగా వివిధ జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించడంతో పాటు ప్రజా సభలలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ రెండు సంవత్సరాల పాలనను ప్రజలకు వివరించడం, కొనసాగుతున్న సంక్షేమ–అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం గా తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 8 మరియు 9 తేదీల్లో హైదరాబాద్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. ఈ అంతర్జాతీయ సమ్మిట్‌లో తెలంగాణ విజన్ డాక్యుమెంట్–2047ని విడుదల చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమ్మిట్ ద్వారా రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

## బీహార్ సీఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారం.. హాజరైన ప్రధాని మోడీ

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** బీహార్ ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. రికార్డ్ స్థాయిలో ఆయన 10వ సారి సీఎంగా బాధ్యతలు తీసుకున్నారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తర్వాత, కొత్త ప్రభుత్వం ఈ రోజు కొలువుదీరింది. పాట్నా గాంధీ మైదాన్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతో సహా కేంద్రమంత్రులు అమిత్ షా హాజరయ్యారు. ఎన్డీయే ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే, చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్‌తో పాటు ఇతరులు హాజరయ్యారు. సీఎం నితీష్ కుమార్‌తో పాటు డిప్యూటీ సీఎంలుగా సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హాలు బాధ్యతలు చేపట్టారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీయ కూటమి భారీ విజయం సాధించింది. 243 సీట్లలో ఏకంగా 202 స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 89 సీట్లు, జేడీయూ 85 సీట్లు, చిరాగ్ పాశ్వాన్ పార్టీ 19 సీట్లు, జీతన్ రమ్ మాంఝీకి చెందిన హెచ్ఏఎం పార్టీ, ఆర్ఎల్ఎం మిగిలిన స్థానాల్లో విజయం సాధించాయి. మరోవైపు, ప్రతిపక్ష ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమి కేవలం 35 సీట్లకు మాత్రమే పరిమితమై ఘోర పరాజయాన్ని చవిచూసింది.

## దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేయండి.. కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి సూచన

**న్యూస్ డెస్క్ 20 నవంబర్ (కెరటం న్యూస్):** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ప్రజలు తినే బియ్యాన్ని ఇస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని సీఎం చెప్పారు. గురువారం ఉదయం హోటల్ తాజ్ కృష్ణలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రేక్ ఫాస్ట్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో పంపిణీ చేస్తున్నట్టుగా కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే దీనిపై అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి సూచనపై స్పందిచిన ప్రహ్లాద్ జోషి.. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సివిల్ సప్లయ్ ప్రిన్సిపల్ సెక్రటరీ స్టీఫెన్ రవీంద్ర, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కాగా రేషన్ కార్డు లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తోంది. పేదలకు పోషకాహారం అందించే లక్ష్యంతో దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేసేలా రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

# మంత్రి తుమ్మల ను కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ పాలకవర్గం



**ఖమ్మం టౌన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఖమ్మం కు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నర్సింహారావు (జివై నరేష్ ), ఉపాధ్యక్షుడు బత్తిన నర్సింహారావు (బిఎన్), కోశాధికారి తల్లాడ రమేష్ ఈ రోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి చాంబర్ కొత్త కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఖమ్మం వ్యాపారాభివృద్ధికి, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఛాంబర్ కీలకపాత్ర పోషిస్తుందని, కొత్తగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు మరింత సేవాభావంతో పని చేసి వ్యాపార వర్గాల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. నూతన పాలక వర్గ సభ్యులు తమను ఆశీర్వదించిన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వ్యాపార వేత్తల కోసం పారదర్శకతతో, నిబద్ధతతో పని చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# తుమ్మల యుగంధర్ ను కలిసిన ఛాంబర్ పాలకవర్గం



**ఖమ్మం టౌన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఖమ్మం కు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నర్సింహారావు (జివై నరేష్ ), ఉపాధ్యక్షుడు బత్తిన నర్సింహారావు (బిఎన్), కోశాధికారి తల్లాడ రమేష్ తుమ్మల యుగంధర్ ను మర్యాదపూర్వకంగా కలసి వారిని సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన ఛాంబర్ పాలక వర్గ సభ్యులను తుమ్మల యుగంధర్ అభినందించారు.

# రిమోట్ కంట్రోల్ తో తూకం లో రైతులను మోసం

- **దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేయాలి**
- **తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ**



**ఖమ్మం టౌన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** పత్తి, మిర్చి ఎలక్ట్రిక్ కటాలు రిమోట్ కంట్రోల్ తో తూకం తక్కువ చూపించి రైతులను వరుస గా మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం రైతు సంఘం ఆఫీస్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశం లో రమేష్, రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక గ్రామాల్లో రైతులు నుంచి పత్తి, మిర్చి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రిక్ కోటాల్లో తూకం రిమోట్ కంట్రోల్ తో తక్కువ చూపుతూ మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలు పంటలు దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు అని ప్రభుత్వ కొనుగోలు, వ్యవసాయ మార్కెట్లో తక్కువ ధరలు రైతులు తమ ఇండ్లు వద్ద వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు కి మొగ్గు చూపుతున్నారు అని దీని అసార చేసుకుని దళారులు రైతులను భారీగా మోసం చేస్తున్నారని రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా సాహెబ్, వాసిరెడ్డి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కుసుపూడి మధు, సొసైటీ డైరెక్టర్ తాటికొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం...

## మేయర్ నీరజ, వడ్డెబోయిన



**ఖమ్మం టౌన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం నగరంలోని ప్రభాత్ టాకీస్ దగ్గరలో గల రామాలయం మందిరం వద్ద అన్న ప్రసాద వితరణ భక్త బృందం వారి ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నగర మేయర్ పునకొల్లు నీరజ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు విచ్చేసి జరిగిన మహా అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు అని తెలియజేయుచున్నాము. ఈ సందర్భంగా నీరజ, వడ్డెబోయిన మాట్లాడుతూ భక్త బృందం నెల నెల అమావాస్య రోజున అమావాస్య అన్న ప్రసాదం జరుపుటకు నిర్ణయించి ఈ రోజున మహా అన్నప్రసాద కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా పిలవటం ఎంతో సంతోషంగా ఉందని భక్త బృందానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు నోముల శ్రీనివాసరావు, పంతంగి అశోక్, ఎం భాస్కర్, అశోక్,రేణుక 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాసరావు, మైనార్టీ అధ్యక్షులు ఎస్కే ఖాజా, ఏరువా కృష్ణమూర్తి, గోజే వీరన్న, కూతురు రమేష్, రాకొండే కృష్ణ, గుజ్జరు శ్రీను, సాయి,భూమా రమణ ,చోకారపు నవీన్,గట్ల రాంబాబు, గౌతం బాబా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన విత్తన చట్టం - 2025 పై అవగాహన కార్యక్రమం





**ఖమ్మం టౌన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** వైరా కృషి విజ్ఞాన కేంద్రం నందు నూతన విత్తన చట్టం 2015 పై అవగాహన మరియు అభిప్రాయ సేకరణపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. నూతన విత్తన చట్టం లోని అంశాలను గురించి మధిర వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.కె.రుక్మిణి దేవి, కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా కె..వి.కె. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.సుచరిత దేవి, వ్యవసాయి అధికారులు, రైతులను ఉద్దేశించి, నూతన విత్తన చట్టం 2015 అభిప్రాయ సేకరణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ డి.పుల్లయ్య, విత్తన చట్టంలో చేపట్ట వలసిన సవరణలు, వ్యవసాయ శాఖ వారి యొక్క పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కెవీకీ శాస్త్ర వేత్తలు డా. చైతన్య, డా.పావని మరియు ఫి. ఎన్.ఎమ్.ఫణిశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారులు, రైతులు, సీడ్ డిలర్లు, ఎఫ్పిఓ సభ్యులు పాల్గున్నారు.

# ఛాంబర్ విజయం స్ఫూర్తిగా ముందుకు సాగండి

## మున్నూరు కాపులకు ఆర్ జె సి కృష్ణ పిలుపు





**ఖమ్మం టౌన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు11 మందికి9 మంది వివిధ పదవులకు ఎన్నిక ద్వారా, మరికొంతమంది ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపులు ఐక్యంగా సత్తా చాటాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు .చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు కులస్తుల సన్మాన కార్యక్రమం గురువారం సాయంత్రం త్రీ టౌన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఆయన నివాసం లో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన మెంతుల శ్రీశైలం, మలిశెట్ వెంకన్న (గీత) , బైరిశెట్టి శ్రీనివాసరావు (టక్ శ్రీను) , యర్రా అప్పారావు, బాసా మల్లికార్జున్, జంగిలిరమణ, వాసంశెట్టి రామారావు, మాటేటి కిరణ్ , మాటేటి రాకేష్ లను మిగతా నాయకులతో కలిసి కృష్ణ ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో కూడా మున్నూరు కాపులు పోటీచేసిన చోట మిగతా బీసీలను కలుపుకొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీలు కూడా మున్నూరు కాపులకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని,అప్పుడే తమ మద్దతు వారికి ఉంటుందని స్పష్టం చేశారు.చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొత్తా సీతారాములు,ములగుండ్ల శ్రీహరి,కనకం జనార్దన్, తోట రామారావు,మాటేటి నాగేశ్వరరావు,రాకం శ్యామ్, చౌడపువెంకటేశ్వర్లు,ఉప్పు మోహన్ రావు, నూనె శశిధర్,యువజన నాయకులు మాటెటి రవి,17వ డివిజన్ అధ్యక్షులు పగడాల మోహన్రావు 27వ డివిజన్ అధ్యక్షులు మూగల శ్రీనివాసరావు 28వ డివిజన్ అధ్యక్షులు నాయిని నరసింహారావు 29వ డివిజన్ అధ్యక్షులు ఎర్ర అశోక్ 31 డివిజన్ అధ్యక్షులు శెట్టి రమేష్ 32వ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ 33 వ డివిజన్ అధ్యక్షులు మార్త నరసింహారావు 34వ డివిజన్ అధ్యక్షులు కోయిల వీరభద్రం 35వ డివిజన్ అధ్యక్షులు వెన్న పండు 36వ డివిజన్ అధ్యక్షులు వెనిగల భాస్కర్ 46వ డివిజన్ అధ్యక్షులు కనకం భద్రయ్య 47వ డివిజన్ అధ్యక్షులు మాటేటి రామారావు 48వ డివిజన్ అధ్యక్షులు శాబాసు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థికి ఘనంగా సన్మానం






**ఖమ్మం ఎడ్యుకేషన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ మరియు సిరి ఆర్ట్స్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహించచన ఇంటర్నేషనల్ డాన్స్, మ్యూజిక్ ఫెస్ట్ -25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 8వ తరగతికి చెందిన లక్ష్మీ తేజస్విని కి సంగీత కిరణం అవార్డు సాధించింది. కార్యక్రమం అనంతరం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీ తేజస్విని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు లక్ష్మీ తేజస్విని ని అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అన్నదానం మహా భాగ్యం... వద్దిరాజు రవిచంద్ర

## అన్నదానానికి 20క్వింటాల్ బియ్యం విరాళం





**ఖమ్మం బ్యూరో, 20 నవంబర్ (కెరటం న్యూస్):** అయ్యప్ప స్వాములకు మండల కాలం అన్నదానం నిర్వహించడం మహా భాగ్యం అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఖమ్మం ముస్తఫానగర్ పెట్రోల్ బంక్ సమీపంలో గల శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు 41రోజులు (మండల కాలం )నిర్వహిస్తున్న అన్నదాన మండపాన్ని గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ దివ్య మణికంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఖమ్మం లో అయ్యప్ప స్వాములకు 41రోజులు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా తన వంతుగా అన్నదానానికి 20క్వీటాల్ బియ్యం విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం లో దివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ చిర్ర రవి, సెక్రటరీ పుట్ట మల్లికార్జున్,సామినేని రవి,నిదిగొండ శేఖర్, తేజ,కిషన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను రెచ్చగొట్టొద్దు...మంత్రి తుమ్మల




**రఘునాథపాలెం, 20 నవంబర్ (కెరటం న్యూస్):** స్వార్థ రాజకీయాల కోసం రైతులను రెచ్చగొట్టవద్దని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాథపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో పంట కొనుగోలు, వివిధ అంశాలపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ చిరకాల మిత్రులు భాజాపా అధ్యక్షులు రాంచందర్ రావు మేధావి కావచ్చు కాని వ్యవసాయం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, ఆయన మాటలు వింటే రైతాంగం నవ్వుకుంటున్నారని, రాజకీయాల కోసం రైతులను అవమానించవద్దని హితవు పలికారు. పత్తి కొనుగోలు అంశం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని తెలుపుతూ పూర్తి స్థాయిలో కేంద్రం పత్తి కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు పచ్చి అబద్ధాలను రామచందర్ రావు ప్రచారం చేస్తున్నారని అన్నారు. 11.75 క్వింటాళ్ల ఉన్న సరాసరి దిగుబడి అర్థాంతరంగా 7 క్వింటాళ్లకు కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని అన్నారు. కిస్సాన్ కప్పాస్ యాప్ విధానం, తుఫాన్ వచ్చినప్పటి నుండి 8 నుంచి 12 శాతం తేమ రావడం లేదని, మినహాయింపు ఇవ్వాలని అనేక సార్లు కోరినప్పటికీ కేంద్రం స్పందించకుండా రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. యూరియా సరఫరా, పత్తి కొనుగోలు, ఇతర పంటలకు సంబంధించి కేంద్ర మంత్రుల దగ్గరకు స్వయంగా ముఖ్యమంత్రి వెళ్ళి దరఖాస్తులు అందించిన ఎటువంటి ఫలితం లేదని అన్నారు. జిన్నింగ్ మిల్లుల సంబంధించి ఎల్ 1, ఎల్ 2 విధానం వల్ల రైతులు కష్టపడుతున్నారని అనేక సార్లు ప్రతిపాదనలు పంపినప్పటికి ధర్నా వరకు పరిస్థితి రావడానికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సోయా, పెసర్లు, కందులు, జొన్నలు, మొక్కజొన్న, వరి వంటి అన్ని పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, ప్రతి సంవత్సరం వేయి కోట్ల రూపాయలు భారం పడినప్పటికీ రైతు సంక్షేమం కోసం భరిస్తున్నామని అన్నారు. రైతాంగానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పంట రుణాలు 2 లక్షల రూపాయల లోపు ఉన్న రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేశామని అన్నారు. బ్యాంకుల దగ్గర నుంచి సమాచారం సేకరించి 25 లక్షల 6 వేల మంది రైతులకు ఒకే విడతలో రుణ మాఫీ చేసిన దమ్మున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. భాజాపా పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఒక్క రూపాయి రుణమాఫీ చేసిన చరిత్ర లేదని అన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదేలైనప్పటికీ ఒకే సంవత్సరంలో లక్షా 6 వేల కోట్లు రైతు సంక్షేమం అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం బాకీ పెట్టిన యాసంగి రైతుబంధు నిధులు విడుదల చేశామని అన్నారు. భారీ వరదల వల్ల లక్ష 22 వేల ఎకరాలలో పంట నష్టం వాటిల్లితే ఎకరానికి 10 వేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించామని, గత సంవత్సరం వరదలకు పరిహారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి అనేక ప్రతిపాదనలు పంపినప్పటికీ ఒక్క రూపాయి కూడా రాలేదని, తెలంగాణ రైతాంగం పట్ల తీవ్రమైన వివక్ష కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు కుటుంబానికి 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. రైతులను బజారు లో నిలబెట్టిన భాజపా నాయకులు నేడు నీతులు చెప్పడం విడ్డూరమని అన్నారు. జిన్నింగ్ మిల్లుల ఎల్ 1, ఎల్ 2 నిబంధనలు, తేమ శాతం మినహాయింపు ఇవ్వకపోవడం, కొనుగోలు ప్రారంభించిన నెల తర్వాత ఎకరానికి 7 క్వింటాళ్ల నిబంధన పెట్టడం వంటివి కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలకు నిదర్శనమని మంత్రి విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సహాయంతో ఇక్కడి రైతాంగం దేశంలోనే అత్యధికంగా వరి పంట దిగుబడి సాధించారని అన్నారు.

దేశంలోనే ప్రతి సంవత్సరం దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తూ బోనస్ అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఆయిల్ పామ్ పంటపై దిగుబడి సుంకం ఎత్తివేయడం వల్ల ఇక్కడి రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. అమెరికా దేశంతో లాలూచీ పడి పత్తిపై దిగుబడి సుంకం 11 శాతం తగ్గించింది వాస్తవం కాదా అని మంత్రి ప్రశ్నించారు. మొక్కజొన్న, సోయాబీన్ వంటి పంటలకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయకుండా ఉంటుందని అన్నారు. గత 10 సంవత్సరాల రాష్ట్రంలో పరిపాలించిన నాయకులు ఎప్పుడూ మార్కెట్ కు వెళ్ళలేదని అన్నారు. వ్యవసాయం అధోగతి పాలు కావడానికి కారణం భారాస పార్టీ అని, రుణమాఫీ లక్ష రూపాయలు చేయడంలో విఫలమయ్యారని, 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా ఇంత పంట గత ప్రభుత్వం కొనుగోలు చేసిందా అని మంత్రి బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తుందని అన్నారు. గత పాలకుల హాయంలో ధాన్యం కొనుగోలు అంశంలో వేల కోట్ల రూపాయల అవకతవకలు జరిగాయని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మీద 50 వేల కోట్ల అప్పు భారం పెట్టిందని అన్నారు. భాజాపా నాయకులు ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని పత్తిపై దిగుబడి సుంకం ప్రవేశ పెట్టాలని, పామ్ ఆయిల్ పై గతంలో ఉన్న 44 శాతం దిగుబడి సుంకం పునఃరుద్దరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిన పత్తి పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దని, అబద్దాలను ప్రచారం చేయవద్దని అన్నారు. బిఆర్ఎస్ నాయకత్వానికి దమ్ము ఉంటే కుటుంబంలో ఉన్న కలహాలను, అక్కడి నుంచి వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బృందాలు ఇప్పటికీ పర్యటించలేదని, గత సంవత్సరం వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, దీనిపై మాట్లాడే బాధ్యత నాయకులకు ఉండదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సైడు కాలువల నిర్మాణాన్ని చేపట్టాలి



**ఖమ్మం త్రీ టౌన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** బొక్కల గడ్డలో మంచి కంటి నగర్ బోర్డు దగ్గర సైడ్ కాలువను వెంటనే నిర్మాణాన్ని చేపట్టాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 47వ డివిజన్లో బొక్కలు గడ్డ ప్రాంతంలో మంచి కంటి నగర్ గారు బోర్డు దగ్గర సైడ్ కాలవను నిర్మించాలని సిపిఎం పార్టీ ధర్నా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలువొడ్డు ప్రాంతంలో మున్నేరుపైన నూతన తీగల వంతెన బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా రోడ్డు వెడల్పు చేసే భాగంగా సైడు కాలువలను తీసినారు కానీ వాటిని వెంటనే నిర్మాణం చేపట్టకుండా కాంట్రాక్టర్లు అలసత్వం చేస్తున్నారు దీనివలన అక్కడ రోడ్డు ప్రక్కనే ఉన్న షాపులు చిన్న చిన్న వ్యాపార వర్గాలు దెబ్బతింటున్నాయి వ్యాపారాలు నడవక ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది కావున తీగల వంత నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని అలాగే రోడ్డు సైడ్ ఉన్న కాలువలను కూడా నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా తీగల వంతెన నిర్మాణంలో భాగంగా రోడ్డు విస్తరణలో భాగంగా మజీదు వైపు ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ మొత్తం కూడా తొలగించాలని చెప్పి అధికారులు సూచిస్తున్నారు దాని వలన షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న చిన్న వ్యాపారస్తులు నష్టపోయే ప్రమాదకరం ఉంది కావున వారికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇచ్చిన తర్వాతనే వాటిని తొలగించాలని వారికి పునరావాసం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నగరంలో చాలా చోట్ల రోడ్ల విస్తరణ పేరుతోటి ఎక్కడ పనులు అక్కడే ఆగిపోతున్నవి పట్టణంలో కూడా రోడ్లు గుంతలు గుంతలుగా ఏర్పడి ద్విచక్ర వాహనాలకు ఇబ్బందికరంగా ఉంది కావున పట్టణంలో రోడ్లు రిపేర్లు చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు 31 వ డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ హిమామ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు షేక్ ఖాసిం, పాషా, షేక్ జానీ, లింగాల వెంకట్ నారాయణ, తమ్మినేని రంగారావు, దుంగ్రోతు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ కల...తిలక్



**ఖమ్మం టౌన్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం కొత్త బస్టాండ్ దగ్గర ఒక ఎకరం స్థలం మంజూరు చేసింది. స్థలాన్ని డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్ కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరపున ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరపున డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ను అభినందించారు.

# ఆ హీరోయిన్‌తో ప్రేమాయణం..

## స్టేజిపైనే ఓపెన్ అయిన తరుణ్ భాస్కర్



**మూవీ న్యూస్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** టాలీవుడ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ పరిచయం అక్కర్లేని పేరు. పెళ్లి చూపులు సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి తరుణ్ భాస్కర్ మొదటి సినిమాతోనే అభిమానులను సంపాదించుకున్నాడు. ఈ సినిమా తరవాత తరుణ్ తీసిన ఈ నగరానికి ఏమైంది సినిమా కూడా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇప్పటికీ ఈ రెండు సినిమాలు టీవీలో వస్తే మిస్ కాకుండా చూసే ప్రేక్షకులు ఉన్నారు. ఈ సినిమా తరవాత తరుణ్ భాస్కర్ దర్శకుడిగానే కాకుండా నటుడిగా సైతం రాణిస్తున్నారు. ఇదిలా ఉంటే తరుణ్ భాస్కర్ గురించి గత కొద్దిరోజులుగా కొన్ని వార్తలు వైరల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

తరుణ్ ఓ టాలీవుడ్ హీరోయిన్ తో ప్రేమలో ఉన్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. అంతే కాకుండా ప్రస్తుతం ఆమెతోనే కలిసి ఉంటున్నారని త్వరలో పెళ్లి కూడా చేసుకోబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలో ఓ ఈవెంట్ లో తరుణ్ తన ప్రేమాయణంపై ఓపెన్ అయ్యాడు. మీ ఫ్రెండ్స్ లో లేదా సెలబ్రెటీలలో అయినా గ్రేటెస్ట్ లవ్ స్టోరీ ఎవరిది అని యాంకర్ ప్రశ్నించింది. దానికి తనదే గ్రేటెస్ట్ లవ్ స్టోరీ అంటూ తరుణ్ భాస్కర్ సమాధానం ఇచ్చాడు. దీంతో తను లవ్ లో ఉన్నట్టు తరుణ్ కూడా ఒప్పుకున్నాడు. మరోవైపు యాంకర్ .. పేరు నాకు తెలుసు కానీ బయటకు చెప్పను అంటూ నవ్వేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టంట వైరల్ అవుతోంది.

# ఏడాదిలో ఏడు సినిమాలు!

**మూవీ న్యూస్, 20 నవంబర్ (కెరటం న్యూస్):** ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌లో అగ్ర కథానాయికలు ఏడాదికి రెండుమూడు చిత్రాలు చేయడమే కష్టమైపోతున్నది. అలాంటిది ఒకే క్యాలెండర్ ఇయర్‌లో ఏడు చిత్రాలు చేసిన దక్షిణాది నాయికగా అనుపమ పరమేశ్వరన్ కొత్త ఫీట్‌ను సాధించింది. గతకొన్నేళ్లలో ఇదే రికార్డని అంటున్నారు. అనుపమ పరమేశ్వరన్ నటించిన లేడీ ఓరియెంటెడ్ చిత్రం ‘లాక్‌డౌన్’ రిలీజ్ డేట్‌ను బుధవారం ప్రకటించారు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. సర్వైవల్ థ్రిల్లర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అగ్రనిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్ నిర్మించింది. ఏఆర్ జీవా దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ ఏడాదిలో అనుపమ పరమేశ్వరన్‌కు ఇది ఏడో రిలీజ్ కావడం విశేషం. ఈ ఏడాది తమిళంలో డ్రాగన్, బైసన్, ది పెట్ డిటెక్టివ్ చిత్రాల్లో నటించింది అనుపమ. అందులో డ్రాగన్, బైసన్ మంచి విజయాల్ని అందుకున్నాయి. తెలుగులో కిష్కింధపురి, పరదా చిత్రాలను చేసింది. మలయాళంలో ‘జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ’ చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో శర్వానంద్ సరసన ‘భోగి’ చిత్రంలో నటిస్తున్నది.

